రైతుల కష్టాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

రేవల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
చిత్రంలో ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

రేవల్లి/గోపాల్‌పేట జనవరి 9: రైతుల కష్టాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామం, గోపాల్ పేట మండలంలోని ఏదుట్ల గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్లను గురువారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్‌అలీ, కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీసీసీబీ అధ్యక్షుడు మామిళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, విద్యుత్ శాఖ సీఈయు బాలస్వామి, డైరెక్టర్ నందకి శోర్, ఎస్ఈ రాజశేఖరం, విద్యుత్ ఏఈ శ్రీశైలం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసీల్దార్లు తిలక్ కుమార్‌రెడ్డి, లక్ష్మీదేవి, ఎంపీడీవోలు శంకర్‌నాయక్, నర్సింహ, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్‌చార్జి మంద సత్యశీలారెడ్డి, గోపాల్‌పేట మండల అధ్యక్షుడు గుండ్రాతి గణేశ్‌గౌడ్, రేవల్లి మండల అధ్యక్షులు వాడాల పర్వతాలు, సత్యాశీలరెడ్డి, వెంకటేశ్, రవి పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ప్రారంభం

వనపర్తి టౌన్, జనవరి 9 : వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్‌రేట్ కార్యాలయంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ మల్లు రవి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి,అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. అంతకుముందు ఆయన పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

బాలకార్మికులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 9: ఆపరేషన్ స్మైల్-11లో భాగంగా బాలకార్మికులు భిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి వారికి ఆశ్రయం కల్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ జనవరి 1నుంచి 31వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14ఏండ్ల లోపు పిల్లలను చదువునేందుకు బడిలో ఉండాలే తప్పా పనిలో ఉండకూడదన్నారు. మైనర్లను పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో పట్టుబడిన బాలకార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాలు, పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. బాలకార్మికులతో పాటు భిక్షాటన, చెత్తసేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్‌లో గుర్తిస్తామని చెప్పారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీంలు ఇప్పటి వరకు 18మంది బాల కార్మికులను రక్షించారని తెలిపారు. ఇటుక బట్టీలు, భవన నిర్మాణాల్లో పనిచేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసీపీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటి వారు ఎక్కువగా రైల్వే, బస్ స్టేషన్లలో ఉంటారని, టీంలు ఈ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో అక్షరాస్యతశాతం పెంపొందించేందుకు డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా డ్రాప్ అవుట్‌లు గట్టు, కేటీదొడ్డి, అయిజ, రాజోళి మండలాల్లో ఎక్కువగా ఉన్నందున ఆ మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో పాఠశాలకు రావడం మానేసిన 181మంది డ్రాప్ అవుట్లను గుర్తించామని వీరిని తిరిగి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. జిల్లాలో రిస్క్ చేసి పునరావాసం కల్పించిన వివరాలను పత్రికలకు తెలియజేయాలని సూచించారు. పోషణ్ అభియాన్ గురించి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు చురుకుగా పనిచేసి గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు సునంద, సక్రియానాయక్, అక్బర్ బాషా, లక్ష్మణ్, రమేశ్‌బాబు, నర్సింహులు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

కలాం స్ఫూర్తితో ఎదగాలి

గద్వాలటౌన్, జనవరి 9 : అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని ఎదగాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇం డోర్ స్టేడియంలో కలాం స్ఫూ ర్తి యాత్ర గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆ యనతో పాటు ఎమ్మెల్యే బం డ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొప్ప గొప్ప వ్యక్తులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారేనని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఈ స్థాయికి చేరానని తెలిపారు. నేటి సమాజంలో వైజ్ఞానికత, నూతన ఆవిష్కరణలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిం చుకొని కలాం కన్న కలలు నిజం చేయాలన్నారు. రాబోవు రోజుల్లో అన్ని పనులకు కూడా రోబోటిక్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. యాత్రతో ఆధునికత సాంకేతికతనునూ నేరుగా పాఠశాలల విద్యార్థుల ముందుకు తీసుకెళ్లి ప్రేరణ కల్పించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎంతో స్ఫూర్తితో చేపట్టిన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం బస్సులో ఏర్పాటు చేసిన టెక్నాల జీని ఎమ్మెల్యేతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో డీవైఎస్ఎ జితేందర్, స్ఫూర్తి యాత్ర సీఈవో మధులా శ్రీబాబు తదితరులు పాల్గొన్నారు.

రోబోటెక్ వివరాలు అడిగితెలుసుకుంటున్న కలెక్టర్, ఎమ్మెల్యే

జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం..

మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి

వనపర్తి టౌన్, జనవరి 9 : ప్రభుత్వ నిధుల నుంచే కాకుండా వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన అనంతరం ఎంపీ మల్లు రవి స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి కలెక్టరేట్‌లోజిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యుత్ సౌకర్యం బాగుంటేనే పంటలు బాగా పండుతాయనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం జిల్లాలో రెండు సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, ఏడు నూతన సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేశారన్నారు. జిల్లాలో సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 29 లేదా 30 తేదీల్లో వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు సీఎం వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ త్వరలో జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కి శంకుస్థాపన జరుగనుందని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, జి.వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ జి.విజయభాస్కర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంచిరావుపల్లిలో పౌల్ట్రీ ఫాంను తరలించాలి

పెబ్బేరు, జనవరి 9 : మండలంలోని కంచిరావుపల్లి సమీపంలోని పౌల్ట్రీ ఫాంను వెంటనే అక్కడి నుంచి తరలించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన గ్రామస్తులతో కలిసి పౌల్ట్రీ ఫాంను సందర్శించి విలేకరులతో మాట్లాడారు. పౌల్ట్రీ ఫాంలోని కోళ్ల ద్వారా వచ్చే దుర్వాసనతో గ్రామస్తులు ఇబ్బందులు పడటమే గాకుండా, అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఎంత వ్యతిరేకించినప్పటికీ దీన్ని తరలించడం లేదని ఆయన ఆరోపించారు. అలాగే, పెబ్బేరులోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాంలు కాలిపోయిన ఘటనలో దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆయన కోరారు. పెబ్బేరులో సామాజిక వేత్త సత్యంసాగర్‌కు హానితల పెట్టాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వీవీ గౌడ్, జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Gorla Rajashekar S/o Gorla Anjaiah, aged 56 years,Occ: Business, R/oH.No.2-28, Old Bazar, Hanuman Temple road, Badepally, Jadcherla Town,Maha bubnagar Dist, **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లు ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
షెడ్యూల్ -1 : All that the part & parcel of residential house Plot No.111/A, extent 33.33 Sq.yards, (30x10= 300 Sq.fts) in 506 A/1/1,513/A/1 situated within the limits of Wanaparthy town municipality, Wanaparthy Dist,
హద్దులు : East : Plot no.133, **West:** Plot no.110, **North:** Plot no.111, **South:** Plot no.S3 S4 &S5.
షెడ్యూల్ -2 : All that the part & parcel of residential house Plot No.S5, extent 80 Sq.yards in Sy. No. 506A/1/1,513/A/1,situated within the limits of Wanaparthy town municipality, Wanaparthy Dist,
హద్దులు : East : Plot no.S6 &133, **West:** Plot no.S4, **North:** Plot no.111, **South:** R& B Road.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate
New Gunj, Hanuman Nagar, Mahabubnagar
Cell : 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, G.Naresh S/o G.Srinivasulu, aged 25 years, Occ: Driver, R/o H.No.2-98, Parvathapur Village, Ghanpur Mandal, Wanaparthy Dist, **Applicant/ Borrower** G. Vijaya laxmi W/o G. Srinivasulu, aged 37 years, Occ: Agriculture, R/o H.No.2-98, Parvathapur Village, Ghanpur Mandal, Wanaparthy Dist. **Co-applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లు ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part & parcel of residential house Plot No.11, extent 154 Sq.yards,(128.75 Sq. mts) in Sy.No.14/A, AA.Vu, E/1/2, 14/A, AA,Vu,E/2,14/A,AA,Vu,E/2/3, 14/A,AA,Vu,E/2/4,situated within the limits of Ghanpur Village & Mandal, Wanaparthy Dist,
హద్దులు : East : Plot no.17, **West:** 20ft road, **North:** Plot no.10, **South:** Plot no.12.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ **I,MOHAMMED SHAHEEN** S/o **MD MAHAMOOD** R/o H.No:1-10-79/2/B SHAH SAB GUTTA, MAHABUBNAGAR Town and Dist Mahabubnagar T.G., hereby declare that I have changed my name from **MD HUSSAIN**(Old Name) to **MOHAMMED SHAHEEN** S/o **MD MAHMOOD** (New Name)
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఉల్గెపల్లిలో అక్రమ కట్టడాలు

- స్పందించని రెవెన్యూ అధికారులు

మల్దకల్, జనవరి 9 : మండలంలోని ఉల్గెపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి 102,103 సర్వే నెంబర్‌లో గతంలో ప్రజలకు ఇండ్ల నిర్మాణాలకు గానూ పట్టాలు కూడా ఇచ్చారని అయితే గ్రామానికి చెందిన తిమ్మయ్యతో మరో పదిమంది అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని గ్రామానికి చెందిన లక్ష్మమ్మ శాంతమ్మ ఆరోపిస్తున్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ 1995లో అప్పటి ప్రభుత్వం పేదలకు 85ఇండ్ల నిర్మాణాలకు పట్టాలను ఇవ్వగా తాము కూడా పట్టాలు అందుకున్నామన్నారు. అయితే తిమ్మయ్య అనే వ్యక్తి తమకు ఇచ్చిన ప్లాట్లలో నిర్మాణాలు చేపట్టాడని, ఈ ప్లాట్లు తమవి చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంపై ఈనెల 4వ తేదీన తాసీల్దార్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అయితే నేటికి కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తమకు కేటాయించిన స్థలాన్ని తమకే చెందేలా చర్యలు తీసు కొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

సైన్స్‌ఫెయిర్‌లో వనపర్తి విద్యార్థుల ప్రతిభ

వనపర్తి టౌన్, జనవరి 9 : జడ్చర్లలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్ స్పైర్‌లో వనపర్తి విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని డీఈవో అబ్దుల్ ఘనీ వెల్లడించారు. కొత్తకోట నివేదిక పాఠశాలకు చెందిన విద్యార్థి మణికంఠ ప్రదర్శించిన కంట్రోలింగ్ మొబైల్ చార్జర్ యూజింగ్ టైమర్ అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని, సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైనందున గైడ్ మురళీకృష్ణ, విద్యార్థిని డీఈవో అబ్దుల్ ఘని , సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు అభినందలు తెలిపారు.

ఎయిడ్స్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం

వనపర్తి టౌన్, జనవరి 9 : ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ రిసోర్స్ పర్సన్ భవాని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 9వేల కేసులను గుర్తించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునందన్, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ధామ్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ ఉమా, ప్రోగ్రాం ఆఫీసర్స్ యాదగిరి గౌడ్, రామకృష్ణమూర్తి ఉన్నారు.

క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

పాన్‌గల్,జనవరి 9: క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని మాజీ జెడ్పీటీసీ రవి అన్నారు. గురువారం మండలంలోని దొండాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూధన్‌రెడ్డి, పుల్లారావు, రామయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

మదనాపురం, జనవరి 9 : విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తాసీల్దార్ అబ్రహం లింకన్ తెలిపారు. మండలకేంద్రంలోని గురువారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ పర్స్ షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎస్‌బీఐ మేనేజర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంక్ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు

వనపర్తి టౌన్, జనవరి 9 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ఆవోపా మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ముగ్గుల పోటీలను శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆవోపా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లగిశెట్టి శైలజ, దోమ సంగీత, కోశాధికారి శిరీష గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఉదయం 10 నుంచి 11గంటల వరకు నిర్వహిస్తారని, మహిళలు రంగులు, ముగ్గును వెంట తెచ్చుకోవాలని సూచించారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.4వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.1000 ఉంటుందని చెప్పారు. పోటీల్లో పాల్గొనే మహిళలందరికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు. పోటీలలో పాల్గొనే వారు 7981527172, 9492354511, 7989737776 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

అమరచింత, జనవరి 9 : పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొందవచ్చని ఏవో అరవింద్ సూచించారు. ఆహార భద్రత పథకంలో భాగంగా గురువారం మండలంలోని ధర్మాపూర్‌లో ఆయన పంటల మార్పు, అనుసరించే పద్ధతులను రైతులకు వివరించారు. ఈసందర్భంగా ఆయన రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి వరి నారులో పాటించే పద్ధతులను రైతులకు అవగాహన కల్పించి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవో హరిత, రైతులు శ్రీనివాసులు, మాసన్న, అంజి ఉన్నారు.

వసతి గృహాలను పట్టించుకోని ప్రభుత్వం

- బీఆర్ఎస్వీ జిల్లా కోర్డినేటర్ కుర్వ పల్లయ్య

మల్దకల్, జనవరి 9 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వసతి గృహాలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, వసతి గృహాల్లో సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్న నాయకులు నిమ్మకు నేత్తినట్లు వ్యవరిస్తున్నారని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్టినేటర్ కుర్వ పల్లయ్య ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో వసతి గృహంలో గల సమస్యలపై ఆరా తీశారు. ఆనంతరం వసతి గృహం పరిసరాలను పరిశీలించారు. వసతి గృహం విద్యార్థులకు తాగునీటి కోసం ఫిల్టర్ వాటర్ లేదని ఆర్ ప్లాంట్ ఉన్నా అది నిరుపయోగంగా ఉందని, వార్డెన్ కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇక్కడ బస చేయాల్సిన వార్డెన్ ఎప్పుడు వస్తాడో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. అలాగే మరుగు దొడ్లు సైతం నిర్వహణ లోపం వల్ల విద్యార్థులు బహిర్భూమికి బయటకు వెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం చలి ఎక్కువగా ఉందని విద్యార్థులకు నేటి వరకు బెడ్ షీట్లు లేవని దీంతో చలికి వణికిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆవరణలో పాములు విషజంతువులు తిరుగుతుంటాయని వీటి వల్ల విద్యార్థులు భయాందోళనకు గురిఅవుతున్నట్లు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను తీర్చాలని లేకుంటే నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ నాయకులు మాధవ్, వీరేశ్, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ వసతి గృహంలో
గదులను పరిశీలిస్తున్న కుర్వ పల్లయ్య

కర్ణాటకలో ఆర్డీఎస్ నీటి వృథాను అరికట్టాలి

- సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు

ఆర్డీఎస్ ఆనకట్టలో నీటి నిల్వను పరిశీలిస్తున్న సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు, రైతులు

అయిజ, జనవరి 9 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు సమీపంలోని 0 కిలోమీటర్ దగ్గర ఉన్న ఎస్కేప్ గేట్ల ద్వారా ఆర్డీఎస్ ప్రధానకాల్వకు రావాల్సిన నీరు దిగువన ఉన్న తుంగభద్రనదిలోకి చేరుతున్న నీటి వృథాను అరికట్టాలని అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నేత, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీఎస్ రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఆర్డీఎస్ ఆనకట్ట, ఎస్కేప్ గేట్లను ఆయన పరిశీలించారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఆయకట్టుకు చేరాల్సిన నీరు కర్ణాటకలోనే ఎస్కేప్ గేట్ల ద్వారా వృథాగా పోతుండడంతో ఆర్డీఎస్ ప్రధానకాల్వలో నీటి ప్రవాహం తగ్గుతుందన్నారు. కర్ణాటకలో ఆర్డీఎస్ నీటిని అరికడితేనే ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందుతుందన్నారు. ఎస్కేప్‌కు గేట్లు లేకపోవడంతో 30శాతం నీరు వృథాగా తుంగభద్ర నదిలోకి తిరిగి చేరుతుండడంతో అయిజ మండలంలోని ఆయకట్టుకు నీరు అందడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్డీఎస్ ఆనకట్ట తోపాటు ప్రధానకాల్వపై పర్యవేక్షణ చేయకపోవడంతోనే నీరు వృథా అవుతుందని విమర్శించారు. ఇప్పటికే ఒక విడుత 1.078 టీఎంసీల నీటిని తుంగభద్ర డ్యాం ద్వారా ఇండెంట్ నీరు తీసుకున్నప్పటికీ ఆర్డీఎస్ ఆయకట్టులోని డీ-20 వరకు అందలేదని గుర్తు చేశారు. రెండో విడుత 1.04 టీఎంసీల నీరు ఆర్డీఎస్ ఆనకట్టకు చేరేలోగా కర్ణాటక లోని ఎస్కేప్ గేట్లకు మరమ్మతులు చేపట్టి నీరు దిగువన ఉన్న తెలంగాణ పరిధిలోని అలంపూర్ నియోజకవర్గంలోని 37,500 ఎకరాల ఆయకట్టుకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఆర్డీఎస్ అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిన్న హన్మంతు, మాజీ సర్పంచ్ భద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉమే శ్గౌడ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో తెలియజేయాలి

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, జనవరి 9 : పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం రాష్ట్ర డీజీపీ జితేందర్ పోలీస్ సేవల ప్రజల అవసరాలను తెలుసుకోవడం కోసం నూతనంగా తయారు చేసిన క్యూఆర్ కోడ్‌ను లాంఛనంగా ప్రారంభించగా అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎస్పీ రావుల గిరిధర్ డీఎస్పీ వెంక ట్రేశ్వరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భం